
# నువ్వు పెంచిన మొక్క

– ఎమ్. దివాకర్ బాబు



'కిట్టూ' మూడోసారి కేకపెట్టింది వర్ధనమ్మ.

మొదటి రెండుసార్లు సౌమ్యంగానే పిలిచింది. ఈసారి పిలవడంతో కొద్దిగా విసుగు, కోపం ధ్వనించాయి.

వర్ధనమ్మకి చాలా కోపంగా వుంది – చెప్పాపెట్టకుండా ఎగ్గొట్టిన పని మనిషి మీద, అయిపోయిన సబ్బుమీద.

పనిమనిషి వస్తుందన్న నమ్మకంతో బట్టలన్నీ నానపెట్టింది.... ఇప్పుడా బట్టలన్నీ వుతుక్కోవాలి! తెల్లవారిన దగ్గర్నించి వంచిన నడుం ఎత్తకుండా ఏదో ఒక పని. భర్తని ఆఫీసుకి పంపించేసరికి దినచర్యల్లో ఓ ఘట్టం సమాప్తమయింది.... ఇప్పుడీ బట్టలన్నీ వుతకాలి. సాయంత్రం పనిమనిషి వచ్చేవరకూ వుంచితే నాని పాడయిపోతాయి. ఓపిక లేకపోయినా తప్పదు కనుక చీర కుచ్చెళ్ళు పైకి దోపుకుని బట్టలు వుతికే కార్యక్రమంలోకి దిగింది. తీరా అన్నీ సిద్ధం చేసుకుని చూస్తే సబ్బులేదు.... చిర్రెత్తుకొచ్చింది వర్ధనమ్మకి!

'కిట్టూ....' మళ్ళీ కేకపెట్టింది.

వీధిలో ఆడుకుంటున్న కిట్టూకి తల్లి పిలవడం వినిపించినా ఆటల ధ్యాసలో బదులు పలకలేదు.

లేవక తప్పలేదు వర్ధనమ్మకి.... 'కిట్టు.... నిన్నే.... పిలుస్తుంటే వినిపించడంలేదూ...' అంటూ వీధిగుమ్మం దగ్గరికి వచ్చింది.

'ఏవిఁటమ్మా....' ఆడుకుంటూనె జవాబిచ్చాడు కిట్టూ....

'శ్రీరాముడి కొట్టుకు వెళ్ళి బట్టల సబ్బు పట్రా...."

"నేనాడుకోవాలి.... వెళ్ళను....' ఠక్కున సమాధానం చెప్పాడు కిట్టూ....

"ఎంతసేపు.... ఇక్కడేగా వెళ్ళిరావయ్యా.... వచ్చాక ఇష్టం వచ్చినంతసేపు ఆడుకోవచ్చు.... బట్టలు నానిపోతున్నాయి....' వర్ధనమ్మకి త్వరత్వరగా బట్టలు వుతికేసి కాసేపు నడుం వాల్చాలని వుంది.

కిట్టుకి ఆటలు వొదిలి వెళ్ళాలని లేదు. వెళ్ళనని మరోసారి చెప్పాడు.

అసలే అలసట ఆ పైన విసుగు వర్ధనమ్మకి కోపం వచ్చింది. 'వెధవా వెళ్ళవూ....' అంటూ కిట్టూని పట్టుకోబోయింది. కిట్టూ తల్లిని తప్పించుకుని ఇంట్లోకి పరుగుతీసాడు.... 'పట్టుకోచూద్దాం' అని కవ్విస్తున్నాయి కిట్టూ మెరిసే కళ్ళు.... కిట్టువెంట పరిగెత్తింది.... ఎలాగైతేనేం ఎట్టకేలకు పట్టుకుంది.' పట్టుకోలేననుకున్నావా.... ఇప్పుడెక్కడికి పోతావ్' రొప్పుతూ అంది.

'అమ్మా.... అమ్మా.... ప్లీజ్.... నన్నొదిచి పెట్టమ్మా ఆడుకోవాలి....' బ్రతిమాలుకోవడం కిట్టూ వంతయింది.

'అలాగే వదిలేస్తాను. మరి సబ్బు తెచ్చిస్తావా....?'

కిట్టూ క్షణంలో సగం ఆలోచించి 'ఓ మరి డబ్బులియ్యి....' అన్నాడు.

వర్ధనమ్మ కిట్టూ చెయ్యి వదిలి బీరువా వైపు నడిచింది.

'అమ్మా.... ఇప్పుడు పట్టుకోచూద్దాం....' అంటూ ఇంట్లోకి పరిగెడితే దొరికిపోతానని వీధిలోకి పరిగెత్తాడు కిట్టూ.

వర్ధనమ్మకి కిట్టూతో సమానంగా పరిగెత్తే ఓపికలేదు.... ఓపిక [illegible]

పరిగెట్టాడు తనెలా పరిగెట్టగలదు వీధిల్లో బట్టల గొడవే లేకపోతే ఈపాటికి ఓ కునుకు తీసేది రాని పనిమనిషిని. అయిపోయిన సబ్బునీ మరోసారి కసిగా తిట్టుకుంది

పోనీ తనే షాపుకి వెళ్ళి తెచ్చుకుంటే కిట్టూని ప్రతిమాలేకన్నా అదే సులువు అని బైటకి కదలాలంటే చీర మార్చుకోవాలి తలదువ్వుకోవాలి అన్నింటినీ మించి తాళం ఎక్కడుందో వెతుక్కోవాలి ఈ పన్నీ చేయడం కన్నా కిట్టూని బ్రతిమాలుకోవడమే సులువు కిట్టూ చెప్పగానే వినేవాడే ఇప్పుడు ఆటల రంధిలోపడి వెళ్ళినంటున్నాడు ఎలా ఇప్పుడు? కష్టమైనా తప్పదు తనకి ముందు తాళం ఎక్కడుందో వెతుక్కోవాలి

అని లోపలకి వెళ్ళబోతున్న వర్ధనమ్మకి ఆపద్బాంధవుడిలా కనిపించాడు అప్పుడే వీధి మలుపు తిరిగిన ఐస్‌ఫ్రూట్ బండివాడు! బండి వీధిలోకి రావడం ఆలస్యం ఇద్దరు ముగ్గురు పిల్లలు ఐస్‌ఫ్రూట్ కొనుక్కున్నారు

కిట్టూ తల్లి వంక చూసాడు. ఆ చూపులో తనకీ ఐస్‌ఫ్రూట్ కొనిపెట్టమన్న అర్థం గ్రహించింది వర్ధనమ్మ ఐస్‌ఫ్రూట్ బండి చూడగానే తనకి వచ్చిన ఆలోచనని అమలు జరపడానికి అటువైపునించే ప్రోత్సాహం వచ్చింది

తన పనీ అవుతుంది!

వాడి కోరికా తీరుతుంది!

"ఐస్‌ఫ్రూట్ కావాలా?" అడిగింది

కిట్టూ వేగంగా తలాడించాడు కావాలన్నట్టు

'బట్టల సబ్బు తెచ్చిస్తేనే ఐస్‌ఫ్రూట్ కొనిపెడతాను ' ఆశపెట్టింది కొడుక్కి

నాలుగు నిమిషాల తర్వాత వర్ధనమ్మ బట్టలమీదా, కిట్టు ఐస్‌ఫ్రూట్ మీదా దాడి ప్రారంభించారు

* * *

"వర్ధనం. ఓయ్ నందివర్ధనం ఇలా రావోయ్ ఓసారి . " సగం గడ్డం చేసుకున్న వెంకట్రావు వంటింట్లో వున్న భార్యకి వినబడేలా బిగ్గరగా అరిచాడు. చేస్తున్న పనిని వదిలేసి పరిగెత్తుకుంటూ వచ్చింది వర్ధనమ్మ

"ఏవోయ్ నా షేవింగ్ సెట్లో కొత్త బ్లేడు వుండాలి ఏమైంది?"

అనవసరంగా తనని హడావుడి పెట్టడమే కాకుండా బ్లేడు గురించి అడుగుతున్నందుకు అరికాలమంట నెత్తికొచ్చింది వర్ధనమ్మకి. 'బావుంది ఇది అడగడానికా అంత ముద్దుగా 'వర్ధనం' అంటూ పిలిచారు ఇప్పుడడిగితే అడిగారు కానీ ఇంకెప్పుడూ అడగకండి . అయినా మీ బ్లేడు సంగతి నాకెలా తెలుస్తుంది? ఎక్కడ పెట్టుకున్నారో ఏవో' అని వెనుతిరిగింది.

'తెలియదు సరే ఒప్పుకున్నాను పోనీ అట్లా నాలుగడుగులువేసి కొత్త బ్లేడు తెచ్చిపెట్టరాదూ

'హవ్వ' నోరు నొక్కుకుంది వర్ధనమ్మ! ఎవరన్నా వింటే నవ్విపోతారు నేను వెళ్ళడం ఏమిటి!

'నవ్విపోతే సగం చేసుకున్న నా గడ్డాన్ని చూసి నిలబడిపోయి మరీ నవ్వుతారు వెధవ బ్లేడు ఎడ్వర్టైజ్‌మెంట్ చూసి మోసపోయి కొన్నాను ఆరు గడ్డాలకి వస్తుందన్నారు అర గడ్డం కూడా రాలేదు కొత్త బ్లేడు ఇంకోటి వుండాలి అదెక్కడుందో కనబడటంలేదు ఎట్లా ఇప్పుడు?

వర్ధనమ్మ ఖండితంగా చెప్పింది. 'నేను వెళ్ళనంటే వెళ్ళను ' అని!

వెంకట్రావుకి దిగులు పట్టుకుంది ఈ అరగడ్డంతో బైటికి వెళ్ళడం ఎలాగా అని!

వెంకట్రావుని చూస్తుంటే జాలివేసిందేమో వెళుతూ వెళుతూ ఓ సలహా ఇచ్చి వెళ్ళింది వర్ధనమ్మ 'అట్లా ఆలోచిస్తూ కూర్చోకపోతే కిట్టూని వెళ్ళి తెమ్మనకూడదూ ' అని

ఎగిరి గంతేసినంత పని చేసాడు వెంకట్రావు

**ఇటీవల విశాఖపట్నంలో 'శ్రీ గీతా నృత్య కళాశాల' (విజయనగరం) వారు ప్రదర్శించిన 'ఈర్ష్య' నృత్య నాటికలో శ్రీమతి ఉమాసంపత్ ఈ నాటిక విశాఖ మేయర్ శ్రీ ఎస్ ఎస్ ఎన్ రెడ్డి రచించారు**



అంతవరకూ తనకా ఆలోచన ఎందుకు రాలేదా అని తర్కించుకున్నాడు

'కరణేషు మంత్రి' అని భార్యని పొగిడాడు కిట్టూని పిలిచి బ్లేడు తెమ్మన్నాడు

'నేను హోమ్‌వర్కు చేసుకోవాలి నాన్నా అన్న కిట్టూ చెప్పిన సాకు విని నీరుగారిపోయాడు

కిట్టూని కొప్పడిగానీ, కొడతానని బెదిరించిగానీ లాభంలేదు ఆ రెంటినీ లక్ష్య పెట్టే స్థితిని ఎప్పుడో దాటిపోయాడు కిట్టూ అదీకాక పిల్లల్ని కొట్టి, తిట్టి భయపెట్టే పద్ధతికి బద్ధ వ్యతిరేకి తను!

భర్త అవస్థ గమనించి వంటింట్లోంచి వచ్చి భర్తతో రహస్యంగా కిట్టూచేత తను సబ్బు ఎలా తెప్పించిందో చెప్పింది కిట్టూ తెలివికి మురిసిపోయాడు వెంకట్రావు

వర్ధనమ్మ ప్రయోగించిన అస్త్రాన్ని ప్రయోగించాడు కిట్టూమీద!

కిట్టూ ముఖం వెలిగిపోయింది

రెండు నిముషాల్లో కొత్తబ్లేడు వెంకట్రావు చేతిలోకి వచ్చింది కాకుంటే మరో ఇరవై పైసలు ఖర్చు అదనంగా అయింది!

కిట్టూ స్కూలుకి వెళ్ళేటప్పుడు పదిపైసలు, ఇరవై పైసలలో ఇవ్వడం ఎలాగూ తప్పదు అది ఈ రూపేణా ఇచ్చాడు తను! ఎలా అయితేనేం? అనుకున్నాడు

నిన్నగాక మొన్న పుట్టిన వెధవకి అప్పుడే ఎన్ని తెలివితేటలో అనుకుని కొడుకు తెలివితేటలకి మురిసి, తెగ ముచ్చటపడిపోయా రిద్దరూ!

* * *

"కిట్టూ ఒరేయ్ కిట్టూ "

"కిట్టూ ఏమిటమ్మా.. నేనింకా చిన్న పిల్లాడినా కృష్ణమూర్తి అని పిలు ." అన్నాడు కృష్ణమూర్తి

కృష్ణమూర్తి ఇప్పుడు గవర్నమెంటు వుద్యోగి! నెలకి పదిహేను వందలపైనే జీతం

ఆడపిల్లల తండ్రులు వెంకట్రావు ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు అందర్లోకీ తాడేపల్లిగూడెం వాళ్ళ సంబంధం బాగా నచ్చింది వర్ధనమ్మకి పిల్ల లక్షణంగా సంసార పక్షంగా వుంది. అన్నీకలుపుకుని అర లక్షవరకూ ముట్టచెప్తాం అంటున్నారు అడగాలే కానీ ఇంకాస్త పెచ్చు ఇమ్మన్నా ఇస్తారు వర్ధనమ్మకి నచ్చితే వెంకట్రావుకి నచ్చడం సంప్రదాయం! వెంకట్రావుకీ నచ్చింది

అయితే అమ్మాయి నచ్చవల్సింది. 'ఊఁ' అనవల్సిందా కృష్ణమూర్తి

ఆ సంగతి ముచ్చటిద్దామనే 'కిట్టూ' అని వర్ధనమ్మ ఎప్పట్లా పిలిస్తే అలా పిలవద్దని చెప్పాడు కృష్ణమూర్తి

వర్ధనమ్మ వెంకట్రావు కృష్ణమూర్తికి చెరోక పక్కనా కూర్చుని అమ్మాయి ఫొటో చూపించి, ఎంతకట్నం ఇస్తారో, ఏ ఏ లాంఛనాలు జరుపుతారో అన్నీ వివరంగా చెప్పారు

## నీరసం

ప్రతి నటుడూ నవరసాలనూ
అభినయించగలడేమో కాని
ఏ నటుడు కూడ
ఒప్పించలేని రసమొకటుంది
అదే 'నీరసం'
కడుపు నిండిన వాడికి
కొరుకుడు పడనిది.
దాన్ని తేలిగ్గా ఒప్పించి
ప్రేక్షకులను మెప్పించగలడు
అన్నార్తుడు.
వాడికి జీవితమంతా రిహార్సల్సే
కాని వాని కడుపుకింత గంజి లేదు
అందుకే
వాడు నీరసాన్ని
అంత బాగా
అభినయించగలడు?!

—కిరణ్

# నువ్వు పెంచిన మొక్క

మీరేం ఇదవకండి....'అయ్యగోరు బెయిల్‌మీద వచ్చేత్తారు....వచ్చిందాంట్లో సగం మనది కాదనుకుంటే కేసూ, గీసూ ఏమీలేదు.... వొత్తానండీ....అయ్యగోరు వచ్చేసరికి ఆలీసం అవుద్దేమో సెప్పిపోదామని వచ్చానండి....'' అని ఏకబిగిన చెప్పేసి వెళ్లిపోయాడతను.

వెంకట్రావుకి తన చెవుల్ని తనే నమ్మ బుద్ధి కాలేదు.

అంతా విని 'మీ ఇష్టం...' అన్నాడు కృష్ణమూర్తి.

వర్ధనమ్మ అప్పటివరకూ కొడుకు ఏమంటాడోనని భయపడుతూ వుంది. 'వర కట్నాన్ని రూపుమాపాలి' అన్న యువతుల నినాదాలకు భయపడో, ఆదర్శం ఆవకాయ అనో కొడుకు కట్నంవద్దని ఎక్కడంటాడో-నని భయపడుతున్న ఆమెకి కొడుకు మీ ఇష్టం అనడం కొండెక్కినంత సంబరాన్ని కలిగించింది.

"అయితే ఓ షరతు...." అన్నాడు కృష్ణమూర్తి.

మళ్లీ షరతంటున్నాడేవిటి? హడలిపోయింది వర్ధనమ్మ.... కొడుకు కట్నం వద్దనకుండా వుంటే కొండకి వస్తానని మనసులోనే మొక్కుకుంది.

"షరతేవిటోయ్" అన్నాడు వెంకట్రావు.

"నాకు ఉద్యోగం వచ్చాక స్కూటరు కొనిస్తానన్నారు. ఇంతవరకూ కొనలేదు. స్కూటరు కొంటేనే పెళ్లి చేసుకుంటాను...."

వర్ధనమ్మకి కృష్ణమూర్తి కిట్టులాగానే కనిపించాడు. నిండుగా నవ్వేసింది. 'ఒరి వెర్రినాగన్నా.... దానికోసమా..... ఆ వచ్చే కట్నం డబ్బంతా నీదే-కాదుట్రా....నీ ఇష్టం. ఏం కావాలంటే అది కొనుక్కో. అయినా అది ముట్టుకోవడం ఎందుకు? స్కూటరు కొనివ్వమని మీ మామగార్నే అడుగుదాం.... ఏమంటారండీ...."

నీమాటే నామాట అన్నట్టు తలూపాడు వెంకట్రావు.

'వాళ్లకొని పెట్టేట్టయితే స్కూటరు వద్దు. మోటార్‌బైక్ కొనిపెట్టమని చెప్పు....' అన్నాడు కృష్ణమూర్తి.

'నానాయనే.... నాకా ఆలోచనే రాలేదు....నువ్విలా ఇది కావాలమ్మా అని అడుగు.... వాళ్లచేత కొనిపిస్తాను.... ఏం? పదివేనొందలు సంపాదించుకునే అల్లుడికి ఆ మాత్రం కొనిపెట్టలేరూ..... ఎంత ఇస్తే వాళ్ల పిల్లే అంత సుఖపడుతుంది.... స్కూటర్ కొనాలి. అలా అవుతే సంబంధం ఖాయం అయినట్లే లెఖ్ఖ అని ఉత్తరం వ్రాయండి' అంది వర్ధనమ్మ.

నెలరోజులు తిరక్కుండానే కృష్ణమూర్తి పెళ్లి జరిగింది.

కట్నం డబ్బు పైసా అయినా ఖర్చు పెట్టకుండా మొత్తం భార్య పేర బాంక్‌లో వేశాడు కృష్ణమూర్తి!

★ ★ ★

కృష్ణమూర్తి కారు కొన్నాడన్న వార్త ఆకాశవాణి అమ్మలక్కల కేంద్రాలనుండి ప్రసారం అయి వీధి వీధంతా క్షణాల్లో తెల్సిపోయింది. ఏదేయినా వర్ధనమ్మ అదృష్టవంతురాలని అత్తలు వ్యాఖ్యానిస్తే, కోడలొచ్చిన వేళావిశేషం అలాంటిది అని కోడళ్లు గుసగుసలాడుకున్నారు.

వర్ధనమ్మ సంగతి సరేసరి కొడుకు ప్రయోజకత్వం గురించి దారిన పోయే వాళ్లని ఇంట్లోకి పిలిచి కాఫీ వగైరాలిచ్చి మరీ మరీ చెప్తోంది.... వాళ్లకి తన కొడుకు కొన్న టి. వి., ఫ్రిజ్, ఫర్నిచర్ అన్నీ చూపెడుతోంది! పెళ్లయిన సంవత్సరం లోపునే తన ముచ్చట్లన్నీ తీరుతున్నందుకు తనంత అదృష్టవంతురాలు మరెవరూ లేరని మురిసిపోతోంది కోడలు సరళ.

వెంకట్రావుకి కూడా సంతోషంగా వున్నప్పటికీ.... ఇలా చీటికీ, మాటకీ అవసరం వున్నదీ, లేనదీ గొప్పలకోసం ఆఫీసులో అప్పు తీసుకుని కొనడం నచ్చలేదు.... జీతమంతా ఆ లోనుకనీ, ఈ లోనుకనీ కట్ అయిపోతే ఇక చేతికొచ్చేది ఏముంది? తన పెన్షన్‌తో సంసారం గడవదు. కానీ అన్నిటికీ ఆయనే వున్నాడు అని వెంకటేశ్వరస్వామికి ఓ దండం పారేసి కొడుకు తీసుకు రాబోయే కొత్త కారుకోసం భార్య, కోడలు, ఇరుగు పొరుగులతోపాటు తనూ ఎదురు చూస్తూ కూర్చున్నాడు.

కారుకోసం ఎదురు చూస్తున్నారు అందరూ.... సాయంత్రం అయిదు కొట్టినప్పటినించీ వీధిగేటు దగ్గరే నిలబడ్డారు ఆత్రంగా.

ఇక రెండు మూడు నిమిషాల్లో కారులో కృష్ణమూర్తి వస్తాడనుకుంటూండగా కృష్ణమూర్తి ఆఫీసు ప్యూను ఓ పిడుగులాంటి వార్త తెచ్చాడు.

ఆ వార్త విన్న ముగ్గురి గుండెల్లో శత ఘ్నులు పేలాయి...

మిన్ను విరిగి మీద పడ్డట్టు, కాళ్ల క్రింద భూమి కృంగిపోయినట్టు అనిపించింది.

అందరికన్నా ముందుగా తేరుకున్న వెంకట్రావు. మా అబ్బాయిని అరెస్ట్ చేశారా?! ఎందుకు???!" హీనస్వరంతో అడిగాడు.

"అసలిది అందరూ సేసే పనేనండి. ఆడు సీమ్ మినిస్టరవనీండి, స్వీపర్ అవనీండి అందరూ సేసే పనేనండి. అయ్యగోరి అదురుట్టం బాగోక దొరికిపోయారు. నన్నడిగితే అసలు లంచం తీసుకోని వోడు ఈ భూపపంచంలో వోలు మొత్తంలో వోడున్నాడో-చెప్పండి.... ఏంటండి బాబూ అలాగయిపోయారు.

## వేలి ముద్రల గుర్తింపుకి లేసర్‌బీమ్

అనేక ప్రయోగాలలో లేసర్‌బీమ్స్‌ను ఉపయోగించి ఎలాంటి వస్తువుల మీదనైనా గల వేలి ముద్రలను గుర్తించడంలో జపాన్‌లో పోలీసు శాఖ నియమించిన పరిశోధకుల బృందం కృతకృత్యులయ్యారు.

ఇలాంటి లేసర్‌బీమ్ ప్రయోగాలు జపాన్‌లో విజయవంతం కావటం యిదే ప్రథమమని, దీనివల్ల వేలి ముద్రలను స్పష్టంగా, త్వరితగతిని కనుగొనడానికి వీలైందని, నేర పరిశోధకులకు యిది ఎంతగానో తోడ్పడుతుందని పోలీసులు చెప్పారు.

ప్రస్తుతం పోలీసు ప్రతినిధులు వేలి ముద్రలపై అల్యూమినం పొడరును వేసి, ఎమ్మట వానిని గిలాటిన్ పేపరు మీదికి ఎక్కిస్తారు. అయితే మరకలను తుడిచివేసి నూనె, లక్క లాంటి పదార్థాలతో కప్పి వున్న వస్తువులపై గల వేలి ముద్రలను కనుగొనడానికి ఈ సంప్రదాయ పద్ధతి పనికి రావడం లేదు. ఈ సమస్యను యిక్కడ లేసర్ కాంతి కిరణ ప్రయోగ పద్ధతి పరిష్కరించింది. కాగితం, కప్పులు, గ్లాసు ముక్కలు, లోహపు బొమ్మలు, ప్లాస్టిక్ టేపు తదితర వస్తువులను ఈ ప్రయోగాలలో ఉపయోగించి వానిపై వేలి ముద్రలను వేసి, ఈ వేలి ముద్రలను లేసర్ కాంతి కిరణాలను ప్రసారం చేయడం ద్వారా ఫోటోలు తీశారు.

వేలి ముద్రలను సేకరించడం అసాధ్యమైనప్పుడు దానిపై ఒక ప్రత్యేక రసాయనిక పదార్థాన్ని చల్లుతారు. అది మానవ స్వేదంలో అమినో యాసిడ్ కలిసినందువల్ల నీలం రంగుగా మారి, వేలి ముద్రలను సేకరించడానికి వీలు కల్పిస్తుంది. (జ.వా.)